Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# బౌద్ధ సాహిత్యంలో - ఉసుకారులు

**Dr Samudrala Priskilla**
**Department of Telugu, Assistant Professor**
**Government College (A), Rajamahendravaram**
**East Godavari, 533103, Andhra Pradesh,**
**priskilla.samudrala@gmail.com, 7075091195**

**ఉపోద్ఘాతం:**

బాణాలను తయారు చేయడంలో గిరిజనుల పాత్ర కీలకమైనది. ప్రాచీన చారిత్రక సాంస్కృతిక సాహిత్య గ్రంథాల్లోనూ గిరిజనులలో ఉసుకారుల ప్రస్తావన కనిపిస్తుంది

గిరిజనులు అడవుల్లో నివసిస్తూ, వేట ప్రధాన వృత్తిగా జీవనం సాగిస్తూ ఉంటారు. అందులో భాగంగా బాణాలు తయారు చేయడం వారికి బాగా తెలిసిన పని. అడవిలో లభించే వెదురు పదునైన రాళ్లు, లోహాలు, పక్షుల ఈకలు ఉపయోగించి బాణాలను తయారు చేసేవారు.

**తెలుగు సాహిత్యంలో ఇసుకారులు:**

గిరిజనుల గురించి సాహిత్యాధారాలతో పరిశీలిస్తే నిషాదులు, కిరాతులు, భిల్లులు బాణాలు తయారు చేసేవారుగా కనిపిస్తారు. ఏకలవ్యుడు నిషాధ తెగకు చెందినవాడు. బాణాలను ప్రయోగించిన వానిగా కనిపిస్తాడు. కిరాతార్జునీయంలో కిరాతుడు అర్జునుడితో చేసిన యుద్ధఘట్టంలో విలువిద్య గొప్పతనం తెలుస్తుంది. రామాయణంలో శబరి నివాసంలో గిరిజనులు తమ రక్షణ కోసం బాణాలను విల్లులను ఉపయోగించే వారిని తెలుస్తుంది.

ఆత్మరక్షణ కోసం మాత్రమే చేయకుండా ఇసుకారులు/కమ్మరులు రాజరిక వ్యవస్థలో సైన్యం కోసం బాణాలను తయారు చేయడం కనిపిస్తుంది. ద్రావిడ భాషలో చెప్పబడే భిల్లులు విలువిద్య తెలిసిన వారుగా గుర్తించొచ్చు. నేటి ఆధునిక కాలంలో వీరు చత్తీస్గడ్, జార్ఖండ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మొదలైన ప్రాంతాల్లో గిరిజనులుగా కనిపిస్తారు. ప్రస్తుతం పండుగలు, జాతరలు, జరుపుకునే క్రమంలో బాణాలను ప్రదర్శన రూపంలో చూపించడం కనిపిస్తుంది.

**ప్రాచీన గ్రంథాల్లో ఇ/ఉసుకారులు:**


ఋగ్వేదంలో లోహపు అంచులు కలిగి, వెదురు కర్రను ఉపయోగించి, పక్షుల ఈకలను ఉపయోగించి, బాణాలు తయారు చేసినటువంటి అంశాలు కనిపిస్తాయి. వాజసనేయ సంహితలో బాణాలు తయారు చేసే వారిని “ఇసుకారా” అనే పేరుతో ప్రస్తావించడం కనిపిస్తుంది. కౌటిల్యుని అర్థశాస్త్రంలో కూడా ఆయుధాగారాధ్యక్షుడు ఉన్నట్టు గమనించవచ్చు. ధనుర్వేదసారంలో వెదురుతో తయారు చేసిన బాణం, సన్నటి లోహంతో కొనకు అమర్చిన బాణాలు ఉపయోగించిన ప్రస్తావనలు కనిపిస్తున్నాయి. తెలుగు సాహిత్యంలో పండితారాధ్య చరిత్రలో పాల్కురికి సోమనాధుడు విల్లంబులు తయారు చేసేవారి నైపుణ్యం గురించి ప్రస్తావిస్తాడు. మహాభారతంలో తిక్కన విరాటపర్వంలో కూడా కనిపిస్తుంది. జానపద సాహిత్యంలో చెంచులు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

బాణం తయారు చేసే వారని, అడవిలో దొరికే బిల్లుగడ్డిని వాడే వారని, బాణాలు తయారు చేసే వారిని "అమ్ములవాడు" అనే పదం ప్రయోగించిన అంశాలు పంపిస్తాయి.

<u>చారిత్రకంగా ఇసుకారులు(బాణాలు)</u>:


ఆర్కెలాజికల్ ఆధారాలతో చూస్తే మొట్టమొదటిగా దక్షిణాఫ్రికాలో "సిబుడుగుహ"లో ఆధారాలు కనిపిస్తాయి. బాణాలను వాడేవారని తెలుస్తుంది. ఐరోపా ఆసియా ఖండాల్లో పాతరాతి యుగంలో ఎముకలతో తయారు చేసిన బాణాలు కనిపిస్తాయి. భారతదేశంలో నర్మదా నది లోయలోనూ, మధ్యప్రదేశ్ భీమ్ బెట్కా గుహల్లోనూ బాణాలు ఉన్న ఆధారాలు కనిపిస్తాయి. బాణాలు వేట నుండి మొదలై ఆత్మరక్షణతోను, యుద్ధం కోసం, వృత్తిగాను, కొనసాగి నేడు జాతరలో ప్రదర్శన పూర్వకంగా చారిత్రక ఆధారంగా, జీవనశైలికి ఆధారంగా, నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తాయి. బాణాలు తయారు చేసిన అంశం గిరిజన జీవన విధానానికి ప్రతిబింబంగా గుర్తించవచ్చు.




<u>బౌద్ధ సాహిత్యంలో ఉసుకారులు</u>:

బౌద్ధ సాహిత్యంలో గిరిజనుల జీవనక్రమంలో బాణాలు తయారుచేసే వారిని ఉసుకారులు, కమ్మరులుగా పేర్కొన్న పదాలు కనిపిస్తాయి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in




ధమ్మపదంలో చిత్తవర్గంలో ఉసుకార, శరకారి అనేటటువంటి పదాలు బాణాలను తయారు చేసే వారికి వాడినటువంటివిగా కనిపిస్తాయి. బాణాలను తయారు చేసే వారిని మేధావులుగా ధమ్మపదంలో పేర్కొన్నారు. ఎగుడు దిగుడుతో వంకర టింకరగా ఉన్నటువంటి కర్రను నిటారుగా చేయగలిగినటువంటి జ్ఞానము గలవారని, మనసును కూడా సక్రమమైన మార్గంలో నిలపాలని చెప్పేందుకు ఉదాహరణ కోసం బాణాలు తయారు చేసే వారిని పోల్చి చెప్పడం జరిగింది.

పుష్ప వర్గంలో మారుని పూలబాణాన్ని చేదించినట్టుగా శరీర తత్వాన్ని గురించి తెలుసుకోవాలని చెప్పబడింది. ఇక్కడ ప్రయోగించినటువంటి "మారునిపాత్ర" నకారాత్మకంగా కనిపిస్తుంది. పండిత వర్గంలో నిపుణులు నీటిని నడుపుతారని, కమ్మరులు బాణాన్ని వంచగలరని, జింక చర్మం ధరించిన అంశాలు తెలియజేసిన ఉదాహరణలు ఆనాటి గిరిజనులకు ప్రత్యేకగా కనిపిస్తాయి. దండవర్గంలో కమ్మరులు శరాన్ని తిన్నగా చేస్తారని చెప్పబడింది. ప్రకీరణ వర్గంలో చీకటిలో బాణం వేయడం అనేది నిష్ప్రయోజనం అని, చెడ్డవారి వల్ల మంచి ప్రభావం ఏమీ ఉండదని ప్రస్తావించబడింది. నాగవర్గంలో ధనుర్భాణాల దాడిని తంతి సహిస్తుందని చెప్పబడింది.

మహాజనక జాతక కథను బట్టి చూస్తే రాజు ఉసుకారుని గమనించి ఎందుకు ఒక కన్నే వాడుతున్నావు అని ప్రశ్నిస్తే, ఉసుకారుడు రెండు కళ్ళు తెరిస్తే చూపు లక్ష్యానికి చేరదని, ఒక కన్ను మూసుకుని చూస్తే లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, చెప్పడంతో రాజు విషయం గ్రహిస్తాడు. ఉసుకారులను బౌద్ధ సాహిత్యంలో మేధావులుగా జ్ఞానవంతులుగా చిత్తశుద్ధి గల వారిగా ఏకాగ్రతను తెలియజేసే వారికి ఉదాహరణలుగా పేర్కొనబడ్డారు. ఇవన్నీ కూడా విశిష్ట జీవన విధానానికి నిలువెత్తు సాక్ష్యాలుగా నిలుస్తాయి. క్రీస్తుపూర్వం ఐదో శతాబ్దం నాటికి భారతీయ సంస్కృతిలో గిరిజన(ఉసుకారుల) జీవన విధానం వారి సంస్కృతి విశిష్టమైనదిగా కనిపిస్తుంది.

నేటి కాలానికి భారతీయ సంస్కృతి, వారసత్వం కాపాడుకోవాల్సిన, గ్రంథస్తం చేయవలసిన అవసరం ఉంది. బాణం గాలిలో ఊగకుండా నేరుగా నిర్దేశించిన లక్ష్యానికి వెళ్లాలంటే ఏం చేయాలో ఇటువంటి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఆలోచనాత్మక అంశాలు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ కి సంబంధించిన విజ్ఞానాన్ని డాక్యుమెంట్ చేయగలిగితే తరువాతి తరాలకు ఉపయోగపడుతుంది అనడంలో ఇటువంటి సందేహము లేదు.

ఆదార గ్రంధాలు:

1. THE DHAMMAPADA; The Buddha's Path to Freedom,Translated from the Páli, by Acharya Buddharakkhita, Introduction by Bhikkhu Bodhi, Buddhist Publication Society, First BPS edition 1985. (1-29to 31)
2. ధమ్మ పదము - బుద్ధ గీత: చర్ల గణపతి శాస్త్రి, 1995, డిజిటల్ లైబ్రరీ.
3. ధమ్మ పదం - రత్నాకరం బాలరాజు, 1994, డిజిటల్ లైబ్రరీ.
4. ధమ్మ పదం - మోక్షానంద స్వామి (అనువాదం) 1983, డిజిటల్ లైబ్రరీ.
5. బౌద్ధ దర్శనం - కత్తి పద్మారావు, లోకాయుత ప్రచురణలు.
6. ఋగ్వేదం: ధనుర్వేద సూక్తం - 6వ మండలం 75వ సూక్తం: బాణాలను తయారు చేసే వ్యక్తిని 'ఇషుకృత్' అని పిలిచేవారు.
7. కౌటిల్యుడు- 'అర్థశాస్త్రం: రెండవ అధికరణం,Book 2, 18వ అధ్యాయం: ఐదు ప్రధాన రకాల బాణాలను ప్రస్తావించాడు: వేణు- వెదురుతో చేసినవి. శర: రెల్లు గడ్డితో చేసినవి. శలాక: పూర్తిగా ఇనుముతో చేసినవి. దండాసన: శిక్షణ కోసం వాడేవి. నారాచ: పూర్తిగా లోహంతో నిర్మితమై, అత్యంత శక్తివంతమైనవి. అనువాదకుడు: ఆర్. శామశాస్త్రి
8. మహాభారతము (శాంతి పర్వము)- మోక్షధర్మ పర్వం, అధ్యాయం 178 శ్లోకం 12, ఇషుకారమివ ఏకాగ్రం" - ఇషుకారుడి లాంటి ఏకాగ్రత కలిగి ఉండాలని చెప్పే సందర్భం.
9. పండితారాధ్య చరిత్ర (ద్విపద కావ్యం), పాల్కురికి సోమనాథుడు., సంపాదకులు: చిలుకూరి నారాయణరావు., ప్రచురణ: ఆంధ్ర పత్రిక ముద్రణాలయం, మద్రాసు (1939).
10. పాల్కురికి సోమనాథుని కృతులు - ఒక సమీక్ష: రచయిత: జి.వి. సుబ్రహ్మణ్యం. విషయం: ఇందులో సోమనాథుడు పేర్కొన్న 18 రకాల కులవృత్తుల జాబితాలో 'ఉసుకారుల' (బాణకారుల) సామాజిక స్థితి గురించి విశ్లేషణ ఉంటుంది. లింగధారి అయిన ఒక భక్తుని ఏకాగ్రతను వర్ణించేటప్పుడు "బాణమును సరిచేయు ఉసుకారుని వలె" అని ఉంటుంది
11. తెలుగు వీరగాథా కవిత్వము: ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు,పబ్లికేషన్: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ (మొదటి ముద్రణ 1970, ఇందులో పలనాటి వీరచరిత్ర మరియు ఇతర కథల్లోని యుద్ధ పరికరాల తయారీదారుల (ఉసుకారుల) గురించి ప్రస్తావనలు ఉన్నాయి.
12. జానపద కథా లహరి: సంపాదకులు: ఆచార్య నాయని కృష్ణకుమారి, పబ్లికేషన్: తెలుగు అకాడమీ, హైదరాబాద్, 'ఇషుకార న్యాయం' అనే జానపద కథా రూపం మరియు దాని నీతి గురించి వివరణ ఉంటుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

13. తెలుగు జానపద విజ్ఞాన భిక్షువు: బిరుదురాజు రామరాజు, వివిధ వృత్తులు వారి సామాజిక జీవనంపై విశ్లేషణ ఉంది. ఉసుకారుల వంటి వృత్తి నిపుణుల ప్రస్తావన 'సామాజిక చరిత్ర' విభాగంలో కనిపిస్తుంది.

14. *Ancient India* (Bulletin of the Archaeological Survey of India).Taxila Excavations" Volume: No. 4 (1947-48) & No. 15. - సర్ జాన్ మార్షల్ చేసిన తవ్వకాల రిపోర్టులో బాణాల తయారీ కేంద్రాలు, వివిధ రకాల బాణం కొనల వర్గీకరణ (Arrowhead classification) సవివరంగా ఉంది.